క్లుప్తంగా

కంటివెలుగు శిబిరం తనిఖీ

యాదగిరిగుట్ట: పట్టణంలోని అంగడీబజార్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు మంగళవారం సందర్శించారు. కంటి వెలుగు కేంద్రానికి వచ్చిన పలువురితో ఆయన మాట్లాడారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించి బాలింతకు కేసీఆర్ కిట్టు అందజేశారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, ప్రిన్సిపల్ విష్ణు కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, దుర్గయ్య, లింగస్వామి, అంజయ్య, శీనప్ప, రాములు, గోపి, మహేష్, కళ్యాణి పాల్గొన్నారు.

శర్బనాపురంలో ఇంటింటికీ 'సీపీఎం'

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మొండిచేయి చూపించారని అన్నారు. పంట రుణాలు ఏకకాలంలో పూర్తి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేష్, సత్యారాజయ్య, నవీన్, సారయ్య, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

పారదర్శకంగా 'డబుల్' ఇళ్లను పంపిణీ చేస్తాం

ఆలేరురూరల్ : పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తామని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అఖిలపక్ష నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ప్రతి 20 మందికి ఒక మండల స్థాయి అధికారిని నియమించి విచారణ చేసి జాబితా తయారు చేస్తున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మల్లేషం వెంకటేష్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి

తుర్కపల్లి: మండల కేంద్రంలోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి దాతలు సహకరించాలని పలువురు శివ స్వాములు అన్నారు. మంగళవారం ఆలయ పునరుద్ధరణ పనులను శివస్వాములు ప్రారంభించారు. కార్యక్రమంలో పెండెం నర్సింహులు, చంద్రమౌళి, కిష్టయ్య, రవిందర్, శంకర్, బాల్‌రాజు, శేఖర్, రాజు, సాయిరాజ్, పుట్ట శివకార్తీక్, బిక్షపతి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో టీయూఎఫ్ఐటీసీ నిధుల నుంచి చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ కార్యక్రమంలో కౌన్సిలర్ అందె శంకర్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

12న టాలెంట్ టెస్టు

ఆలేరురూరల్ : ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు, కంతి విక్రం, భార్గవి, లావణ్య, రమ్య, పూజిత, రాజేష్, లోకేష్, నితిన్, వెంకటేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక

మోటకొండూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం దండు మహేందర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గ్యార నరేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్సార్‌టీపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముదుగుల రాజకుమార్, సీస మహేందర్, సొప్పరి కృష్ణ, రాములు, శ్రీను, రాజు, కావటి కనుక రాజు, రోషయ్య, నర్సింహా చారి ఉన్నారు.

ప్లాట్ల పరిశీలన

భువనగిరి : బీఎన్ తిమ్మాపురం గ్రామ పునరావాసం కోసం భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ వద్ద ఏర్పాటు చేస్తున్న ప్లాట్లను మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బాధితులకు కేటాయించిన ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆయన వెంట నాయకులు మహేష్, గండయ్య, చంద్రయ్య, ధనుంజయ్య పలువురు నాయకులు తది తరులు ఉన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

బొమ్మలరామారం : విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ ఎంపీఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీఓగా వచ్చిన నిలీమను, బదిలిపై వెళ్తున్న వెంకటేశ్వర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, పర్యవేక్షకులు జ్ఞానప్రకాష్ రెడ్డి, పలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తరగతులకే పరిమితం.. ఆటలకు దూరం

- ప్రభుత్వ పాఠశాలల్లో వేధిస్తున్న పీఈటీల కొరత
- 12 పాఠశాలలకు ఆరుగురు మాత్రమే..
- ఆటల్లో రాణించలేకపోతున్న విద్యార్థులు



పెద్దకందుకూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల

యాదగిరిగుట్ట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఆడిపాడుతూ చదువుకోవాల్సిన బాల్యం తరగతి గదులకే పరిమితమవుతోంది. చదువుతో పాటు వ్యాయామ విద్యకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మండలంలో ఆరుగురే పీఈటీలు..

యాదగిరిగుట్ట మండలంలో మొత్తం 46 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 32, ప్రాథమికోన్నత పాఠశాలలు 12, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 2 ఉన్నాయి. 12 ప్రాథమికోన్నత పాఠశాలు ఉండగా 1565 మంది విద్యార్థులున్నారు. కాగా 6 పాఠశాలలకు మాత్రమే పీఈటీలు ఉన్నారు. మండలంలోని చొల్లేరు, దాతర్‌పల్లి, గౌరాయపల్లి, కాచారం, పెద్దకందుకూరు, జెడ్పీహెచ్ఎస్ పీడబ్ల్యూ యాదగిరిపల్లి పాఠశాలలకు పీఈటీలు లేరు. పీఈటీలు లేని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లే వ్యాయామ ఉపాధ్యాయులుగా అదనపు విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులకు ఆటలు ఆడించాల్సిన పరిస్థితి నెలకొంది.

క్రీడా పరికరాలు కరువు..

కొన్ని పాఠశాలల్లో క్రీడా పరికరాలు సైతం లేవు. స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాల సందర్భంగా క్రీడలను నిర్వహించేందుకు సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం లేదు. మరికొన్ని పాఠశాలలో క్రీడా పరికరాలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభ కనబర్చేందుకు అవకాశం లేకుండా పోతోంది. విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నా పట్టించుకున్నవారే కరువయ్యారని విద్యా ర్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వ్యాయమ ఉపాధ్యాయులను నియమించి క్రీడలకు జీవం పోయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆటల్లో రాణించలేకపోతున్నాం



నాకు ఆటలంటే చాలా ఇష్టం. కానీ పాఠశాలలో ఆటలు ఆడించడానికి వ్యాయామ ఉపాధ్యాయుడు లేరు. వ్యాయమ ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆటల్లో రాణించలేకపోతున్నాం. మాలో ప్రతిభను గుర్తించే వారు కరువయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వ్యాయామ ఉపాధ్యాయుడి నియమించాలని కోరుతున్నాం.

– మనోజ్ కుమార్, పదవ తరగతి విద్యార్థి, దాతర్‌పల్లి

పీఈటీలు చాలా అవసరం



విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యం. వారికి ఆటలు ఆడించడానికి, క్రమశిక్షణలో పెట్టడానికి వ్యాయామ ఉపాధ్యాయులు చాలా అవసరం ఉంది. క్రీడల వల్ల శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను గుర్తించివారిని ఆయా క్రీడల్లో సుశిక్షితులుగా చేయాల్సిన బాధ్యత పీఈటీలపై ఉంటుంది.

– హరిశంకర్, ప్రధానోపాధ్యాయుడు, పెద్దకందుకూరు

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి దంపతులు

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం కొనసాగాయి. ఇందులో భాగంగా ఆలయంలో స్వామి వారి చక్రతీర్థ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దంపతులు కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. బుధవారం స్వామి వారి శతఘటాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను గ్రామానికి తీసుకపోయే కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం



రథ సేవలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మహామ్మాయిదేవి, పరమేశ్వరుల దేవాలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం రథోత్సవంతో ముగిశాయి. ఉదయం దిష్టికుంభం నిర్వహించిన అనంతరం పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్టించి డప్పువాయిద్యాలతో పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు ప్రసాద పంపిణీ, అన్నదానం చేశారు. అనంతరం నవగ్రహాలు, వీరబ్రహ్మేంద్రస్వామికి, నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేపూరు రాంమోహనచారి, నందిగామ కృష్ణమాచారి, రాఘవేంద్రచారి, స్వామి, ఆనంద్‌చారి, వీరాచారి, ప్రభాకరచారి, శ్రీనివాసచారి, యాదగిరిచారి, బ్రహ్మాచారి, మహేశ్, రవి, శ్రీనివాస్‌శర్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

భువనగిరి : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ. 4వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యా రంగానికి ఎక్కువ నిధులు కేటాయించి స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు బుగ్గ ఉదయ్, నాయకులు కిరణ్, సేహాల్, కార్తీక్, యువరాజ్, అజయ్, రమణ, భానుశంకర్, మానస, అనూష, అఖిల, ఐశ్వర్య పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో



యాదగిరిగుట్ట : రాస్తారోకో చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు

భువనగిరి : యాదగిరిగుట్ట మండలం వంగపల్లి వద్ద జాతీయ రహదారిపై ఇసుక లారీ ఢీ కొట్టడంతో మృతి చెందిన కాశపాక ఎల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతిడి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు మంగళవారం రాయగిరి గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. భువనగిరి రూరల్ సీఐ వెంకటయ్య మృతిడి కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. సుమారు గంటపాటు రాస్తారోకో చేయడంతో కిలో మీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, ఎంపీటీసీ పాశం శివానంద్, నాయకులు పల్లెర్ల యాదగిరి పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట: మండలంలోని వంగపల్లిలో లారీ ఢీ కొట్టి మృతి చెందిన కాశపాక ఎల్లేష్ (36) కుటుంబాన్ని ఆదుకోవాలని, లారీ డ్రైవర్‌ను శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట, ప్రధాన రహదారిపై మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం రాస్తారోకో చేశారు. మృతికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు ఇంకా అదుపులోకి తీసుకోకపోవడం దారుణమన్నారు. పోలీసులు స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులుపోలీస్ స్టేషన్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో చేయడంతో వాహనాలు బారులుదీరాయి.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

మోత్కూరు : డైమండ్‌పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం అకారణంగా విధుల్లో నుంచి తొలగించిన ఏడుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పనకబండ డైమండ్ పౌల్ట్రీలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. డైమండ్ చికెన్ ప్రొడక్స్ లిమిటెడ్ కంపెనీని సీఐటీయూ అనుబంధం చేస్తూ నూతనంగా యూనియన్ ఏర్పాటు చేశామన్నారు. యాజమాన్యానికి, యూనియన్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను, నూతన కమిటీని పరిచయం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కూరెళ్ల రాములు, మండల కన్వీనర్ సామ శ్రీనివాస్‌రెడ్డి, పౌల్ట్రీ ఫామ్ ఎం.డి.శోభారాణి, శ్రీనివాస్, ఉప్పల నర్సయ్య, జి.శ్రీనివాస్, నాగరాజు, వెంకట్‌రెడ్డి, బీరయ్య, నరేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులకు సన్మానం

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో స్థానిక మల్లికార్జున హైస్కూల్ విద్యార్థులు పాల్గొని స్వర్ణ పతకాలు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెపల్లి మల్లారెడ్డి మంగళవారం పతకాలు సాధించిన పల్చం మోక్షిత, పల్చం రక్షితలను పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని బిక్కేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం ఎస్ఓటీ పోలీసులు పట్టుకుని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ప్లాట్లు కేటాయించాలని వినతి

భువనగిరిటౌన్ : 2009 సంవత్సరంలో ఇందిరమ్మ రెండో విడతలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన వారికి వెంటనే ప్లాట్లు కేటాయించాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలుపుల కమలాకర్ మంగళవారం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అకుల యాదగిరి, ఉపేందర్, అంజనేయులు, పావణి, నిర్మల, బాలమణి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం, కప్రాయపల్లి, టి. రేపాక, ఉప్పలపహడ్, పారుపల్లి గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు లబ్ధిదారలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లగ్గాని రమేష్ గౌడ్, దయ్యాల రాజు, సామ వరలక్ష్మి, ప్రమీల, సరిత, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు.తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం నాయకుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ సహకారంతో తాటి కార్పొరేషన్ చైర్మన్ బూర వెంకటేశం పంపించిన రూ.15 వేల చెక్కును మంగళవారం స్పెషల్ ఆఫీసర్ యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో యాదయ్య, లక్ష్మీనర్సింహా రెడ్డి, రామచంద్రు గౌడ్, వెంకన్న, యాదగిరి, లచ్చయ్య, నర్సయ్య, యాదగిరి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్ : మండలంలోని నెమురగొముల పరిధిలోని మీదితండా వద్ద గల శ్రీకంచెల మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

యాదగిరిగుట్ట: మన యాదాద్రి – మన బాధ్యతలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటిలోని 4వ వార్డులో ఆర్‌పీ సుజాత, యూడబ్ల్యూహెచ్ బృందం సభ్యులు సాయి కిరణ్, సతీష్ మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు.

షేవింగ్, కటింగ్ కిట్లు అందజేత

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని నాయీ బ్రాహ్మణులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య షేవింగ్, కటింగ్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎజాజ్, వెంకటస్వామి, లోకేష్, నర్సింహులు, కర్రె అజయ్, విక్రమ్ పాల్గొన్నారు.

రైతుహక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడిగా కర్ణాకర్

రాజాపేట : తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గుంటి కర్ణాకర్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలు యాదవ్, జిల్లా అధ్యక్షుడు గుర్రం నర్సింహ మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు. చేతుల మీదుగా తన నియామక పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



గుండాల : హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట : వృద్ధులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గుండాల : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని టీపీసీసీ కార్యదర్శి బీర్ల అయిలయ్య విమర్శించారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండలంలోని పాచిల్ల, గుండాల, అంబాల, రామారం గ్రామాల్లో మంగళవారం పాద యాత్ర నిర్వహించారు. ప్రజలకు జోడో యాత్ర కర పత్రాలను పంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగాకోరు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులు దోచుకొని దాచుకుంటున్నారే తప్పా సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పేదోడి కష్టాలు తీరి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మధుసూదన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు రాంరెడ్డి, కొర్న నరేష్, భాస్కర్‌తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు లింగాల భిక్షం, కోలుకొండ యాదగిరి, రాజరత్నం, రామచంద్రయ్య, యాదగిరి, భాస్కర్, వెంకన్న, అత్తి సత్తయ్య, నాగిరెడ్డి, సిరాజోద్దీన్, నారాయణ, పరశురాములు, కనకారెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇస్కిళ్ల, ఉత్తటూరు గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడోయాత్రను నిర్వహించారు. ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ సాల్వేరు అశోక్, ఎండీ జమీరుద్దిన్, గ్రామశాఖల అధ్యక్షులు తాడూరి వెంకన్న, మల్లేశం మాధవరెడ్డి, ఎస్‌కే చాంద్, ఐలయ్య, రవి, శంకరాచార్య, వెంకన్న, శ్రీను, సురేష్, రాజు, గోరిగె నారసింహ, రామచంద్రయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు



మోత్కూరు : రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాభాయి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేశం, బర్రె జహంగీర్, బానోతు భాస్కర్, రావుల రాజు, శ్రీశైలం, చిన్న, చల్లగురుగుల రఘుబాబు, ఇంజ మహేష్, ప్రభాకర్, బెండె లాల్‌రాజు, బెండె శ్రీకాంత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం రమాబాయి అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ, దుర్గాప్రసాద్, టిల్లు, ఉపేందర్, అనూష్, పవన్, సురేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతిని మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, నాయకులు బోడ భాస్కర్, మెంట నర్సింహ, వి.నరేష్, జనార్దన్, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మాట్లాడుతున్న వాసుదేవశర్మ

యాదగిరిగుట్ట: ధూప, దీప, నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు ఇవ్వాలని ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాదు వాసుదేవశర్మ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం నిర్వహించిన ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌవర అధ్యక్షుడు డాక్టర్ పి.రామలింగేశ్వరశర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరికీర్తి, అమరేశ్వరశర్మ, జిల్లా అధ్యక్షుడు ఇంగువ పవన్‌శర్మ, కోశాధికారి రాజేశ్వరశర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దక్షిణామూర్తి, ప్రసాద్‌శర్మ, మాధావాచార్యులు, హరికిషన్‌శర్మ, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు గోపి కృష్ణామాచార్యులు, కాలసర్పం ఆలయ నిర్వాహకులు గడ్డమీది సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న పడాల శ్రీనువాస్

ఆత్మకూరు(ఎం): బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనువాస్, నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనువాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 10 నుంచి 2 వరకు ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో అసంపూర్తిగా ఉన్న పనుల పూర్తి కోసం ఆలేరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, నాయకులు గజరాజు కాశీనాథ్, బొబ్బల ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, మజ్జిగ నరేష్, నాతి భిక్షపతి, నాగం సత్తిరెడ్డి, సోలిపురం నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్ : మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండెబోయిన వెంకటేష్, ఊదరి వరలక్ష్మి పాల్గొన్నారు.

'రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్యరంగానికి మొండిచేయి'

భువనగిరిటౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్యరంగానికి మొండిచేయి చూపించారని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ అన్నారు. మంగళవారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంకెల గారడీగా బడ్జెట్ ఉందన్నారు. అనంతరం బడ్జెట్‌ప్రతులను చింపి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయినివాస్, రాఘేష్, సోహైల్, రేవంత్, నితిన్, వెంకట్, నితిన్, వెంకట్, వసీం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహ్మద్ అతహర్

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని చోక్ల తండ, ఫీర్యాతండాలో రూ. 25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరితరామోజీనాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబనాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహులు, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నాయకులు భాస్కర్‌నాయక్, ఉపసర్పంచ్ సునీతానరేశ్, కిషన్ నాయక్, పాండు, రాంజీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

మోత్కూరు : పెండింగ్‌లో ఉన్న 3నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేశారు. మూడు నెలలుగా తమకు వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ్ కమిషనర్ సి.శ్రీకాంత్ కార్మికుల వద్దకు వచ్చి జనవరి నెల వేతనాలు కార్మికుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. నవంబర్, డిసెంబర్ నెలల వేతనాలు ప్రభుత్వం నుంచి విడుదలై ఎస్టీఓ రావాల్సి ఉందని, రాగానే అందజేస్తామని తెలపడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పలువురు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో సంప్రదాయ పూజలు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో మంగళవారం సంప్రదాయ పూజలు కొనసాగాయి. క్షేత్రపాలకుడిగా కొనసాగుతున్న ఆంజనేయస్వామికి ఆచార్యులు ఆకుపూజ నిర్వహించారు. స్వామి వారిని సింధూరంతో అభిషేకించి, తమలపాకులతో అర్చించారు. అనంతరం నైవేద్యాన్ని సమర్పించారు. ప్రధానాలయంలో, విష్ణు పుష్కరిణి, అనుబంధ ఆలయాలైన శివాలయం, పూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాల వద్ద ఉన్న ఆంజనేయస్వామిని భక్తులు మొక్కుకొని, పూజలు చేశారు. ఇక ప్రధానాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సంప్రదాయ పూజలు కొనసాగాయి. సుప్రభాతం, అభిషేకం, అర్చన, శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం, జోడు సేవలను విశేషంగా నిర్వహించారు.

భక్తులు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ భూపాల్‌రెడ్డి సూచించారు. ఈనెల 14నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం ఆలయం వద్ద నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఏసీపీ వెంకటరెడ్డి, సీఐ వెంకటయ్య, ఎంపీడీవో శ్రీవాణి, సర్పంచ్ గణేష్‌యాదవ్, ఆలయ చైర్మన్ బస్వారెడ్డి, ఈఓ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో నాగుపాము.. భక్తుల ప్రత్యేక పూజలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్ర పరిధిలోని శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం నాగుపాము కన్పించింది. నాగుపాము పడగ విప్పి కదలకుండా ఉండడంతో భక్తులు శివుడి మహిమగా భావించి ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టారు. విషయం తెలిసిన చుట్టుపక్కల ప్రజలు ఆలయానికి వచ్చి నాగుపామును ఆసక్తి తిలకించి పూజలు చేశారు.